వృద్ధాప్య పెన్షన్లు ఉపసంహరించవద్దు

విశాలాంధ్ర - సూళ్ళూరుపేట: ఆది వారం సూళ్లూరుపేట సిపిఎం/సిఐటియు నాయకులు ఆఫీసులో భేటీ అయ్యి, సభ్యులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు నూతన సంవత్సర 2023 శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రజలు కార్మికులు హక్కుల కోసము సంఘటితంగా పోరాడాలన్నారు. జగనన్న ప్రభుత్వము అప్పులు వూబిలో కూరుక పోయిందని తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు కా. అల్లెయ్య విమర్శించారు. జగనన్న హౌసింగ్ స్కీమ్ నత్తి నడకన నడుస్తుందని, ప్రకటించిన లక్షల ఇళ్ళు నిర్మాణములో ఇంతవరకు 5% ఇళ్ళు కూడా పూర్తి కాలేదన్నారు. నిర్మాణానికి అవసరమైన సిమెంటు, ఇసుక, ఇటుక ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని. అలాంటప్పుడు ప్రభుత్వము కేటాయించిన రూ. 1.80 లక్షలు ఏ మూలకు చాలదని, ఇళ్ళు పూర్తి కావాలంటే కనీసము రూ.5 లక్షల నుండి 6 లక్షలు మంజూరు చేయాలని డిమాండు చేసారు.కా.పద్మనాభయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వృద్ధాప్య పింఛన్లు ఏకంగా 3 వేలు ఇస్తానని హామి ఇచ్చి, రూ. 2 వేలతో ప్రారంభించి, జనవరి 2023 కు రూ. 2750/మంజూరు చేసారు. అదే క్రమములో ఆడిట్ పేరుతో ఇంత వరకు పెన్షను పొందుతున్న కొన్ని లక్షల మందికి వుధ్వాసన పలకడం దుర్మార్గం అన్నారు. ఈ తొలగింపును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇంత వరకు పెన్షను పొందుతున్న వారికి పెన్షను కొనసాగించాలని డిమాండు చేసారు. లేని పరిస్థితుల్లో బాధితులు తరుపున నిలబడి పోరాడుతామన్నారు.

తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి

- మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలతో కలసి స్వామి దర్శనం
- భాకరాపేట, ఎర్రావారిపాళెం ప్రాంతాల్లో స్థానిక నేతల ఘన స్వాగతం

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం: ప్రముఖ పర్యాటక మరియు శైవక్షేత్రంగా పిలవబడే తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి వారిని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిలతో కలసి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. తిరుపతి నుంచి బయలుదేరిన మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డిలకు భాకరాపేట, ఎర్రావారిపాళెం ప్రాంతాల్లో స్థానిక నేతలు రపాకాయలు పేల్చి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. పలువురు స్థానిక నేతలు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి తలకోన ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు. తలకోనలో స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులను మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డిలు ఆప్యాయంగా పలుకరిస్తూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయంలో అన్నప్రసాద వితరణ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్టలోని టిటిడికి చెందిన శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఆదివారం అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది.ముందుగా నూతన వంటశాలలో శ్రీరాముల వారు, శ్రీ లక్ష్మీదేవి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు.టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్న ప్రసాద ప్రసాద వితరణ చేస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి దర్శన టికెట్‌ను తీసుకున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

విశాలాంధ్ర - తిరుపతి : మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ స్థానిక రామచంద్ర పుష్కరిణి వద్ద క్యూ లైన్ లో నిలబడుకొని వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల తో కలిసి ఏకాదశి దర్శన టికెట్లు తీసుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ తను మాజీ శాసన సభ్యురాలు అని ఆఫీసులకు తనకు వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేయాలని సిఫారసు చేశానని అయినను కూడా నాకు ఏ విధమైన పాసు ఇవ్వలేదని అయితే అధికార పార్టీ చిన్నచిన్న నాయకులకు మరియు విఐపి లకు ముందు ఇస్తున్నారని ఒక మాజీ శాసన సభ్యురాలుగా నేను ఈ ప్రభుత్వాన్ని మరియు టీటీడీ అధికారులను ఒకటే కోరుకుంటున్నాను మీరు వీఐపీలకు సేవలు చేయడానికి భక్తులు చేయడానిక అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుంచి ఈరోజు తిరుపతికి 16 స్పెషల్ విమాన లో వీఐపీలు వచ్చారని కనీసం తిరుపతిలోని మాజీ ఎమ్మెల్యేలకు అయినా నాకు నా కుటుంబ సభ్యులకు కూడా పాసులు మంజూరు చేయలేని బాధపడ్డారు. గత ప్రభుత్వం లో మేము అందరికీ సమానంగా చూసామని ఈ విధంగా చూడడం చాలా బాధాకరమని తెలిపారు.

పలు అంగన్వాడి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర - సత్యవేడు : సత్యవేడు స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న పలు అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చినట్టు స్థానిక ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వెంకటరమణ నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఆమె పేర్కొన్నారు.ముఖ్యంగా సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఒక అంగన్వాడి టీచర్ పోస్టుకు, 14 అంగన్వాడి హెల్పర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయిందన్నారు.ఇందులో బాగానే నాగలాపురం మండలం సురుటుపల్లి అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు (బిసి-డి) క్యాటగిరీకి కేటాయించారు.అలాగే అంగడి వాడి హెల్పల పోస్టులకు సంబంధించి సత్యవేడు మండలంలో రామచంద్రపురం అంగన్వాడీ కేంద్రం(ఎస్టి),ఇరుగుళం వన్(ఓసి),రాచపాలెం(బిసి బి), గొల్లపాలెం(ఎస్సీ),వరదయ్యపాలెం మండలంలో లక్ష్మీపురం టు(బిసి-ఈ), లక్ష్మీపురం వన్(బి-సిడి), కదూరు(ఎస్సీ),వెంగారెడ్డి కండ్రిగ(ఎస్సీ),సంత వేలూరు హెచ్ డబ్ల్యు(ఎస్సీ),కురింజలం(బిసిబి), నాగలాపురం మండలంలో జానకాపురం అంగన్వాడి కేంద్రం(బిసి బి),సురుటుపల్లి(ఎస్టి) బికె బెడు(ఎస్సీ), ఎస్ ఎస్ పురము(ఎస్టి) తదితర కేటగిరీలకు రిజర్వు చేయడం జరిగిందని వివరించారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారికి పదవ తరగతి ఉత్తీర్ణత, అలాగే 2022 జూలై 1 తేది నాటికి 21 సంవత్సరాలు పూర్తయి 35 సంవత్సరాల లోపు వయసు ఉండాలన్నారు. అభ్యర్థులు వారి దరఖాస్తులను జనవరి 7వ తేదీ లోపు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

సముదాయం గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులు సంబరాలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల కేంద్రంలోని నూతన సంవత్సరంలో పెన్షన్ లబ్ధిదారులకు వాలంటీర్లు ఆదివారం అయినా కూడా సచివాలయ కన్వీనర్లు టీ నాదముని రెడ్డి ఎం భారతి సర్పంచ్ ఎన్ సుబ్రహ్మణ్యం రెడ్డి చేతుల మీదుగా పింఛన్.రూ.2,750 లబ్ధిదారులకు వాలింటర్లు అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్ టీ నాధముని రెడ్డి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నూతన సంవత్సరంలో పెంచిన పింఛన్ రూ.2,750 లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు. పేదల సంక్షేమంతో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం జగనన్న పరిపాలన కొనసాగుతుందన్నారు. సీఎం వైయస్ జగనన్నను ఆశీర్వదించి మరోసారి గెలిపించుకుని సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడానికి వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు మధు లోకేష్ రమ్యకృష్ణ, మోనిక, జ్యోతి,పవిత్ర, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య శ్రీకాంత్ రెడ్డి సేవలు విద్యారంగానికి అవసరం:ఎంపి మిథున్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్, సైకాలజీ విభాగ అధ్యాపకులు ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి సేవలు విద్యారంగానికి ఎంతో అవసరమని పార్లమెంటు ప్యానెల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉద్యోగ విరమణ పొందిన ఆచార్య శ్రీకాంత్ రెడ్డికి పదవీ విరమణ సన్మాన సభ సెనేట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎంపీ మిథున్ రెడ్డి, ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ తదితరులు ఆచార్య శ్రీకాంత్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపిక, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. ఆచార్య శ్రీకాంత్ రెడ్డి బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ఎంతో కృషి చేశారని తెలిపారు. ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం, ఉత్తమ ప్రతిభ కలిగిన ఆచార్య శ్రీకాంత్ రెడ్డి బోధన, పరిశోధనా రంగాలతోపాటు ప్రిన్సిపాల్, సిడిసి డీన్, రెక్టార్ గా ఇటు విశ్వవిద్యాలయం అటు సైకాలజీ విభాగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పద్మనాభం, ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఓఆర్ఐ విభాగ అధ్యాపకులు పిసి వెంకటేశ్వర్లు, డాక్టర్ సుందర్ రాజా రెడ్డి, డాక్టర్ సిద్ధారెడ్డి, డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ పాకనాటి హరికృష్ణ, పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టుకో..... పట్టుకో....

వేడుకగా కొత్తశానంబట్లలో జల్లికట్టు సంబరాలు- ముందే వచ్చిన సంక్రాంతి

విశాలాంధ్ర-చంద్రగిరి: సంక్రాంతి పండుగకు జరుగు జల్లికట్టు సంబరాలు చంద్రగిరి మండలంలో ముందే వచ్చాయి. ఆదివారం చంద్రగిరి మండలం కొత్తశానంబట్ల గ్రామంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జల్లికట్టు సంబరాలు జరపడం ఆనావాయితి. కాని కొత్త శానంబట్లలో మాత్రం న్యూ ఇయర్ ను పురస్కరించుకొని జనవరి 1వ తేది జరపడం ఆనవాయితీ. కొవిడ్ నిబందనలు కారణంగా పోలీసులు అనుమతులు ఇవ్వకపోయన అత్యంత వైభవంగా గ్రామంలో జల్లికట్టు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల కొమ్ములను అందంగా అలంకరించి వాటి కొమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు, ఇతర బహుమతులు కట్టారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొనేందుకు అనేక ఇతర గ్రామాల నుంచి యువకులు పెద్దసంఖ్యలో హజరైయ్యారు. పండుగను తిలకించేందు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. చూట్టు ప్రకల గ్రామాల నుంచి గ్రామస్తులు పెద్ద ఎత్తున పశువులను తీసుకువచ్చారు. పశువులను ముస్తాబు చేసిన తర్వాత ఉత్సహాంగా గ్రామ యువకులు పశువులను యువకులపై వదలిపెట్టారు. పశువులను నిలువరించేందుకు యువకులు కొంత ఇబ్బంది పడ్డారు. ఈతరుణంలో పలువురి యువకులకు గాయాలైయ్యాయి. కొంతమంది పశువులను నిలువరించి, వాటి కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకొని విజయ గర్వంతో కేరింతలు కొట్టారు. కొని పశువులు యువకులను తప్పించుకొని పరుగులు పెట్టడంతో పశువుల యాజమానులు పశువులకు జేజేలు చెప్పారు. నిలువరించేందుకు విశ్వ ప్రయత్నం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పశువులను నిలువరించేందుకు పలువురు యువకులు విశ్వ ప్రయత్నం చేశారు. పశువుల కొమ్ములకు ఉన్న బహుమతులను చేజిక్కించుకోవాలని ఉత్సాహంతో పశువులను నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న విలువైన బహుమతులను లాక్కునే ప్రయత్నం చేశారు. అనేక పశువులు యువకులను తోసుకుంటూ ముందుకు పరుగులు పెట్టగా యువకులు సైతం పశువులను వదలకుండా వాటి వెంట పరుగులు తీస్తూ కొన్ని పశువులను నిలువరించ గలిగారు. వాటికున్న బహుమతులను లాక్కొని కేరింతలు కొడుతూ విజయగర్వంతో చిందులు వేశారు. కొవిడ్ నిబందనలు తుంగలో....మండలంలోని కొత్తశానంబట్ల గ్రామంలో నిర్వహించిన జల్లికట్టులో నిర్వాహకులు నిబంధనలను అతిక్రమించారు. దాదాపు పదివేల మందితో జల్లికట్టు నిర్వహించడంతో కొవిడ్ వచ్చే అవకాశం ఉంది. దీనిపై పోలీసులు సైతం మౌనంగా ఉండటంతో పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

తుమ్మలగుంట కల్యాణ వెంకన్న ఆలయంలో వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

- కొత్త సంవత్సరం కలసి రావాలని శ్రీవారికి వేడుకోలు
- వైకుంఠ ఏకాదశికి సిద్ధమైన ప్రత్యేక ఏర్పాట్లు - ఆలయం వద్ద పోలీసులచే పటిష్ట భద్రత
- భక్తులను ఆకర్షిస్తున్న పుష్పాలంకరణ - కనువిందు చేస్తున్న స్వాగతం తోరణాలు
- నిరంతరం పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : నూతన ఆంగ్ల సంవత్సరం, వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.కొత్త సంవత్సరం రోజున ఆలయానికి భక్తులు భారీగా చేరుకున్నారు.ఆలయంలో పుష్పాలంకరణ, పచ్చని తోరణాలతో సరి కొత్త శోభను సంతరించుకుంది.ఆలయ పరిసరాలతో పాటు గ్రామ శివార్ల నుంచి రంగుల విద్యుత్ దీపాలు, రక రకాల పుష్పాల అలంకరణతో అందంగా ముస్తాబైంది.భక్తుల రద్దీకి తగినట్లు ఆలయం వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తుల మధ్యన తోపులాట, తొక్కిసలాట లేకుండా పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు.తిరుమలలో దర్శనానికి వెళ్ళలేని స్థానికులు అందరూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించేందుకు వచ్చారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గ్రామ శివార్లలోనే వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయం వద్దకు భారీగా తరలి వచ్చే భక్తులకు క్రమ పద్ధతిలో దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు వైకుంఠ ద్వారం ప్రారంభం జనవరి 2వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో సోమవారం తెల్లవారు జామున 4 గంటలకు వైకుంఠ ద్వారంను ప్రారంభించనున్నారు. వైకుంఠ ద్వార దర్శనం,నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆలయం వద్దకు తరలివచ్చే భక్తులకు మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం పర్యవేక్షించారు.ఆలయం వద్ద తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు నిలబడి భక్తులు అందరికీ సులభంగా దర్శనం కలిగించేలా చర్యలు తీసుకున్నారు. ఎంఆర్ పల్లి పోలీసులు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు.. నిరంతర పర్యవేక్షణతుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తెలుగు తల్లి విగ్రహం నుంచే వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నారు. టీటీడీ డెయిరీ ఫాం ఆవరణలో వాహనాలు పార్క్ చేసేందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారిపై నుంచి తుమ్మలగుంట ఆలయంకు వచ్చే వాహనాలను తుమ్మల గుంట చెరువు వద్ద పార్క్ చేసేలా పోలీసులు స్థలాలను సిద్ధం చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా గ్రామస్తులు, శ్రీవారి భక్తులు పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్క్ చేసి తమకు సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు. ఆలయంతో పాటు గ్రామ శివార్లలో జరిగే అన్ని రకాల ఏర్పాట్లును ఎమ్మెల్యే చెవిరెడ్డి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.

పాత అన్నదాన భవనంలో అన్న ప్రసాద వితరణ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల లోని పిఎసి -4 (పాత అన్నదానం కాంప్లెక్స్) లో ఆదివారం సాయంత్రం నుంచి అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది.టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఇక్కడ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నప్రసాదం స్వీకరణకు వచ్చిన భక్తులతో ఆయన మాట్లాడారు.అనంతరం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు.1985 నుండి 2011 జులై 7వ తేదీ వరకు ఈ భవనంలో అన్నదానం కార్యక్రమం జరిగిందన్నారు. భక్తుల సంఖ్య పెరగడంతో వారి సదుపాయం కోసం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనాన్ని నిర్మించామన్నారు. అన్న ప్రసాదం కేంద్రానికి భక్తుల సంఖ్య భారీగా పెరగడంతో తిరుమలలోని నాలుగు ప్రాంతాల్లో మినీ అన్నదానం భవనాలు ప్రారంభించాలని ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పాత అన్నదానం భవనంలో తిరిగి అన్న దానం కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన వివరించారు. ఇక్కడ రోజుకు 15వేల మందికి అన్నదానం జరుగుతుందన్నారు. దీంతోపాటు మరో మూడు చోట్ల మినీ అన్నదానం భవనాలు ప్రారంభించి భక్తులు తాము వసతి పొందిన ప్రాంతాలకు సమీపంలోనే సులువుగా స్వామివారి అన్నప్రసాదం తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమలలో 10రోజుల పాటు జరిగే వైకుంఠ ద్వార సర్వదర్శనం దర్శనం కోసం వచ్చేభక్తులకు తిరుపతిలోని 9ప్రాంతాల్లో ఆదివారం నుండి టోకెన్లు జారీ చేస్తున్నట్లు మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు చైర్మన్ సమాధానం ఇచ్చారు. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు సుమారు లక్షన్నర టోకెన్లు జారీ చేశారని తెలిపారు . 10 రోజుల కోటా పూర్తి అయ్యే వరకు నిరంతరంగా టోకెన్ల జారీ చేస్తామని ఆయన చెప్పారు. సర్వదర్శనం టోకెన్ల జారీ కేంద్రాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. భక్తులు టోకెన్లు తీసుకుని వారికి కేటాయించిన తేదీ,సమయానికే తిరుమలకు రావాలని చైర్మన్ మరోసారి విజ్ఞప్తి చేశారు. తిరుమలలోని క్యూ లైన్లలో కూడా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు వైద్యనాథన్ కృష్ణమూర్తి, అదనపు ఈవో వీరబ్రహ్మం, అన్నదానం డిప్యూటీ ఈవో సెల్వం, ప్రత్యేకాధికారి శాస్త్రి తో పాటు పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు గురుకుల విథ్యార్థి పి.అభిలాష్ జాతీయ క్రీడలకు ఎంపిక అయ్యాడని ప్రిన్సిపాల్ మీరాసాహెబ్ ఆదివారం తెలిపారు. ఇటీవల అన్నమయ్య జిల్లా చిన్న మాండెంలో జరిగిన పసాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయిలో 19 సంవత్సరాల లోపు పోటీలలో ఇంటర్ విథ్యార్థులు ఎస్ గోపిశేషు, పి అభిలాష్, పి వెంకటేశ్వర్లు, పి జవహర్ బాబు, పి చైతన్య, డి యశ్వంత్ పాల్గొన్నారు. వీరిలో విశేష ప్రతిభ కనపరిచిన అభిలాష్ కి జాతీయ క్రీడాపోటీలకు ఎంపిక కావడం జరిగింది. పిడి జానకి రామయ్య, పిఇటి అఖిల్ తేజలను అభినందించారు.

అంగన్ వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ ఉద్యోగాలకు ఈ నెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో ఫర్జానా కోరారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తొట్టంబేడు ప్రాజెక్టు పరిధిలో తొట్టంబేడు, కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లో అంగన్ వాడీ కార్యకర్తలు నాలుగు, మినీ అంగన్ వాడీ కార్యకర్తలు మూడు, అగన్ వాడీ హెల్పర్ 20 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు.తొట్టంబేడు మండల పరిధిలో శివనాథపురం, విరూపాక్షపురం, పెద్దకన్నలిలో అంగన్ వాడీ కార్యకర్తల పోస్టులు... విరూపాక్షపురం యానాదికాలనీలో మినీ అంగన్ వాడీ కార్యకర్త పోస్టు పెద్ద సింగమాల, రౌతు సూరమాల, సి.కొత్తకండ్రిగ, కొణతనేరి, చిలకావారికండ్రిగ, గుండేలిగుంట, కాసరం. కొమ్మనగుంట గ్రామాల్లో అంగనఖ వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఫర్జానా కోరారు.

పిల్లలకు దుస్తులు,బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి

విశాలాంధ్ర-ఏర్పేడు: యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా విశాలాంధ్రఏర్పేడు మండలం అంజిమేడు పంచాయతీ పోతుమానుగుంట ఎస్. టి. కాలనీ పిల్లలతో కేక్ కటింగ్ చేయించి, పిల్లలకు కొత్త దుస్తులు మరియు బిస్కెట్ ప్యాకెట్ పంపిణీ చేయడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ ప్రజలందరికీ యువనేస్తం అసోసియేషన్ టీమ్ తరుపున నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉండాలని ఆ భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. కరోనా బారిన పడకుండా ప్రతీ ఒక్కరు ఇప్పటి నుంచే జాగ్రత పడాలని తెలిపారు. గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ కన్వీనర్ హనుమంత్ నాయక్, కార్యదర్శి జస్వంత్, యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్, వెంకటరత్నం, మహిళా కన్వీనర్ మునెమ్మ, సభ్యులు వైష్ణవి, అరుణ, లక్ష్మీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటలో యువకుడు దారుణహత్య

విశాలాంధ్ర - నాయుడుపేట :ప్రశాంతతకు మారుపేరైన నాయుడుపేటప్రజలు నూతన సంవత్సరం వేడుకల్లో మునిగి తేలుతున్నవేళ, శనివారం అర్ధరాత్రి ఓ యువకుడి దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది. దీంతో పేట ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.ఎటు చూసినా పోలీసుల గస్తీ పట్టణాన్ని మొత్తం తన ఆధీనంలోకి తీసుకున్న.నాయుడుపేట పట్టణ సిఐ ప్రభాకర్ రావు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.కానీ ఊహించని ఈ ఘటనతో పోలీసులు సైతం అవాక్కయ్యారు. పోలీసులు వివరాలు మేరకు నాయుడుపేట మండలం మర్లపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్(25)అనే యువకుడు శనివారం అర్ధరాత్రి 12 45 ప్రాంతంలో దారుణహత్యకు గురయ్యారు. ఈ ఘటన పొగటం కాలనీ ప్రాంతంలో జరిగింది. మృతుడు వెంకటేష్ అమరాగార్డెన్ లో కాపురం ఉంటూ, ఆటో తోలుకుంటూ జీవనం సాగించే వ్యక్తి. హత్యకు కారణాలు వివాహేతర సంబంధమా లేక మరేకారణమా అన్నది పోలీస్ విచారణలో తేలవలసి ఉంది. ఒంటిపై సుమారు 11కత్తిపోట్లు ఉండగా,గొంతుకోసి వెంకటేష్ ని హత్య చేసినట్టు తెలుస్తుంది.నాయుడుపేటపట్టణ సీఐ ప్రభాకర్ రావు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పంచనామా అనంతరం మృతదేహాన్ని వెంకటేష్ బంధువులకు అందజేశారు.త్వరలో అదుపులో తీసుకుంటామని ప్రభాకర్ రావు తెలియజేశారు.

ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన చైర్మన్ అంజురు, పాలకమండలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నూతన సంవత్సర సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలలో భాగంగా పాలకమండలి బోర్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు ఆధ్వర్యంలో దేవస్థానం తరపున చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయం నందు వేద పండితులచే శేషవస్త్రాలతో సత్కరించి, వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు సాధన మున్న, బుల్లెట్ జై శ్యామ్, పసల సుమతి, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మి ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు జూలకంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి, పాలమంగం నీలా, వైసిపి నాయకులు కొండూరు నంద, లక్ష్మీపతి భాస్కర్, పాలమంగం రవి, కొల్లూరు హరినాథ్, కంత ఉదయ్, సూర వారి సురేష్, దేవస్థానం వేద పండితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ, హేమంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో వైభవంగాతెప్పోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారంతెప్పోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీవినాయకస్వామివారు, శ్రీ చంద్రశేఖరస్వామివారు తెప్పపైవిహరించి భక్తులను అనుగ్రహించారు.తెప్పోత్సవాలసందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకుతెప్పోత్సవంకన్నులపండుగగా జరిగింది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైనశ్రీవినాయకస్వామివారు, చంద్రశేఖం స్వామి వారు కపిలతీర్థం పుష్కరిణిలో ఐదు చుట్లు తిరిగారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా తితిదేఅన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు.అదేవిధంగా రెండవ రోజుశ్రీసుబ్రమణ్యస్వామివారు ఐదు చుట్లు,మూడోరోజుశ్రీసోమస్కందస్వామివారు ఐదు చుట్లు, నాలుగో రోజుశ్రీకామాక్షి అమ్మవారు ఏడుచుట్లు, ఐదోరోజుశ్రీచండికేశ్వరస్వామివారు, శ్రీచంద్రశేఖర స్వామివారు తెప్పలపై తొమ్మిది చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవోశ్రీదేవేంద్ర బాబు, ఏఈఓ శ్రీ పార్థసారథి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డి కి..

ప్రముఖుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

పుష్పగుచ్ఛాలు స్థానంలో విద్యాసామగ్రి అందజేత

విశాలాంధ్ర - తిరుపతి : ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి పలువురు ప్రముఖులు నూతన సంవత్సరం - 2023 శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు స్థానంలో విద్యాసామగ్రిని స్వీకరించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ఉదయం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే చెవిరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకు తుమ్మలగుంట నివాసం వద్ద ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డిని పలువురు జిల్లా అధికారులు, పార్టీ శ్రేణులు, ఎంపీపీలు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, ప్రజలు తదితరులు విచ్చేశారు. విద్యా సామగ్రిని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మరికొందరు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సుఖ సంతోషాలతో మెలగాలని ఆకాంక్షించారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా అధికారులు, పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ హరిత, తుడా వీసీ హరికృష్ణ, సెక్రటరీ లక్ష్మీ, జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, చిత్తూరు జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి, మండల తహశీల్దార్ లు భాగ్యలక్ష్మీ, శిరీష, లోకేశ్వరీ, వేంకటేశ్వర్లు, వెంకటరమణ, దస్తగీరయ్య, నాయక్ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

నారా చంద్రబాబు నాయుడును కలిసిన బోయకొండ మాజీ చైర్మన్

విశాలాంధ్ర-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర రాజధాని అమరావతిలో టిడిపి కార్యాలయం నందు ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని బోయకొండ మాజీ చైర్మన్ పుంగనూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ఎస్కె వెంకటరమణారెడ్డి వారి కుమారుడుఎస్ రాజశేఖర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పార్టీ విషయాలను జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు వివరించడం జరిగింది పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పనిచేయాలని సూచించడం జరిగిందన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అన్నారు. ఆదివారం విద్యుత్ ఏడీఈ నాగరాజు, ఏఈ రియాజ్బాషా, సక్ఇంజనీర్ దినేష్ కలసి ఎంపీపీ లతబాలాజీ దంపతులకు పుష్పగుచ్చాని అందించి నూతన సంవత్సర సుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ను అందించడానికి కృషి చేసి రైతుల నుంచి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం వచ్చేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరికీ విద్యుత్ ఎంతో అవసరం కాబట్టి గ్రామాల్లో ఎక్కడ సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో భాగంగా విద్యుత్ ఏడీఈ, ఏఈలు శాలువలు కప్పి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ధనంజయవర్మ, సింగల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి,నాయకులు పద్మనాభరెడ్డి, పట్టాభిరెడ్డి, పురంధర్ శేషాద్రి పలువురు పాల్గొన్నారు. ఉమాదేవీ ఆస్పత్రిని ప్ర ప్రారంభించిన డాక్టర్ రవిరాజు కార్వేటినగరంలో నూతనంగా ఎర్పాటు చేసిన ఉమాదేవి మల్టిస్పెషాలిటీ ఆస్పత్రినిజిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు,డాక్టర్ హరిబాబు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ కార్వేటినగరంలో ఎంబీబీఎస్ అర్హత ఉన్న వైద్యులు అందుబాటులో లేకుండా పుత్తూరు, తిరుపతికి వెళ్లాల్సి వస్తుందని,ఆ ఈబ్బందులు లేకుండా గ్రామీణ ప్రాంతంలో మల్టీస్పెషాలిటీ వైద్య సౌకర్యాన్ని అందుబాటులో తీసుకొచ్చారని, అయితే సరసమైన ధరలతో నాణ్యమైన వైద్యం అందించి గ్రామీణులకు అండగా ఉండాలని కోరారు.అయన వెంట పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, శేషాద్రి, లోకనాథరెడ్డి, పట్టాభిరెడ్డి, పద్మనాభరెడ్డి, పురంధర్ పలువురు ఉన్నారు.

తెదేపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు
మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన జనం

పలమనేరు-విశాలాంధ్ర :పలమనేరులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారీగా సంబరాలు జరిగాయి.ఈ సందర్భంగా భారీగా బాణ సంచా పేల్చడంతొ పాటు కేకులు కట్ చేసి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇక ఉదయం నుంచి మాజీ మంత్రివర్యులు అమర్నాథ్ రెడ్డిని నాయకులు, కార్యకర్తలుతో పాటు జిల్లా నలుమూలల నుంచి భారీగాఅభిమానులు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయం పోటెత్తిన జనంతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

చిట్టి బాబు నాయుడుని సన్మానించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు టిడిపి ఇంచార్జ్ భీమినేని చిట్టిబాబు నాయుడిని ఆదివారం మండల టిడిపి నాయకులు జనార్దన్ రాజు చెంగల్రాయ్ యాదవ్, రవికుమార్, రవి యాదవ్, వాసుదేవరెడ్లు కలిసి సాలువ కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వీరి వెంట మురళి చందాని, చంగల్ రాయులు గంగాధరం, అన్నమలై చెల్లయ్య, మునికృష్ణ కలిశారు. అదేవిధంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ని కలిసి సాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారిలో నాగేశ్వరరాజు, చంగల్రావ్ యాదవ్, రవికుమార్ చంద్ర మౌలి రెడ్డి, రవి రాజు తదితరులు ఉన్నారు, అలాగే మైనారిటీ నాయకులుపర్వీజ్, ఖాజాబీ రఫీ, నౌషాద్, ముజీబ్, దస్తగిరి, సాబీర్, జిలాని భా మునీర్ ఉన్నారు.

వేడుకగా నూతన సంవత్సరాది వేడుకలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలంలో ఆదివారం నూతన సంవత్సరాన్ని ప్రజలు వేడుకగా జరుపుకున్నారు. మండలంలోని దేవళంపేట , శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి, రెడ్డప్ప లు నూతన సంవత్సర సందర్భంగా ఆలయాలను సందర్శించారు. ఆలయాల్లో మంత్రి , ఎంపీలు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయాలకు విచ్చేసిన మంత్రి ఎంపీలకు ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ , అనంత కుమార్ ఆచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .అనంతరం వైసిపి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. మంత్రిని, ఎంపీ ని పుష్పగుచ్చంతో పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ .ఎస్ రెడ్డి ప్రకాష్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి హేమచంద్ర రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరి గోవర్ధన్, సర్పంచులు ఉషా నరసింహులు, ఎస్ .ఎస్ షూకూర్, మధు, వాసుదేవ రెడ్డి, మునిరత్నం, ఎంపీటీసీలు పోకల చంద్ర, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. కల్లూరు విరుపాక్షమ్మ ఆలయాన్ని నూతన సంవత్సర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలికిన చైర్మన్ మురళీధర్

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ లు వెంకట మిథున్ రెడ్డి, రెడ్డప్పలకు రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భర్తచేతిలో భార్య దారుణ హత్య -భర్త అక్రమ సంబంధమే కారణం:నగరి డీఎస్పీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: భర్త చేతిలో భార్య అతికిరాతకంగా హత్య చేయబడిన సంఘటన శనివారం మండల పరిధిలోని టీకేఎం పేట దళితవాడలో చోటు చేసుకుంది. డీఎస్పీ రవికుమార్ కథనం మేరకు టీకేఎం పేట గ్రామానికి చెందిన వీ.మురళీ కుమారుడు పీ.పవన్ కుమార్ (23)కు పచ్చికాపల్లం గుట్టమీద దళితవాడకు చెందిన జ్యోతి(19)తో మూడు సంవత్సరాల క్రితం వివాహమైయింది. వివాహానికి కట్నం కింద రూ.25వేలు, బంగారు ఆభరణాలు ఇచ్చి పెద్దల సమీకక్షంలో వివాహం జరిపించారు. అయితే పెళ్లి అయిన ఏడాది నుంచి టీకేఎం పేట గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్య జ్యోతిని వేధించేవాడు, అదేవిధంగా కట్నం తీసుకురావాలని తరచూ వేధించేవాడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పవన్ కుమార్ వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళతో ఫోన్లో మాట్లాడడం గుర్తించిన జ్యోతి ఆ విషయమై భర్తను నిలదీయడంతో ఆగ్రహించిన పవన్ కుమార్ జ్యోతిని గోడకేసి గట్టికగా కొట్టడంతో ఆమె స్పృహకోల్పోయి కింద పడిపోయింది. అప్పటికీ ఆగకుండా జ్యోతి గొంతుపై తొక్కడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందడంతో మృత దేహాన్ని తన ఆటో ద్వారా ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న జ్యోతి పెదనాన మునస్వామి బంధువులతో కలసి స్టేషన్ వద్దకు చేరుకుని పిర్యాదు చేశారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. డీఎస్పీ వెంట సీ.ఐ చంద్రశేఖర్, ఎస్.ఐ దస్తగిరి ఉన్నారు.

ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి : చిత్తూరు ఎమ్మెల్యే

జిల్లాలో వైయస్ఆర్ పింఛన్ క్రింద వివిధ కేటగిరీల్లో 2,67,796 మంది లబ్దిదారులకు రూ.73.04 కోట్ల లబ్ది : జిల్లా ఇంచార్జ్ కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాత లకు అందించే పింఛన్‌ను పెంచుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మొదటి సంతకం చేశారని జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు.ఆదివారం చిత్తూరులోని అంబేద్కర్ భవన్ లో వైయస్ఆర్ పింఛన్ కానుక క్రింద రూ.2,750 పింఛన్‌ను అందించే జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి, చిత్తూరు నగర మేయర్ అముద, డిఆర్ఓ రాజ శేఖర్, డిఆర్డిఏ పిడి తులసి,జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అవ్వాతాతలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ కానుక క్రింద గతంలో పింఛన్ క్రింద ఇస్తున్న రూ.2,500 లను రూ.250లు పెంచి నూతన సంవత్సర కానుకగా మొత్తం రూ.2,750 లను ప్రతి నెలా అందించనున్నారని తెలిపారు. వచ్చే ఏడాది జనవరి నుండి ఈ పింఛన్ ను రూ.3,000 పెంచుతారని తెలిపారు. మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేశారని తెలిపారు. చిత్తూరు ఎంఎల్ఏ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తన ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్‌ల మొత్తాన్ని ప్రతి ఏటా పెంచుతున్నారని, ఇందులో భాగంగా గతం లో ఇచ్చిన రూ.2,500 పింఛన్ ను ఈ జనవరి నుండి రూ.2,750 లకు పెంచి ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకొంటూ పింఛన్లు పెంపు చేస్తున్నారని, అవ్వాతాతల ముఖంలో చిరునవ్వు చూసేందుకు అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా మన రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత మూడు సంవత్సరాలుగా వివిధ రకాల పెన్షన్లు ప్రతి నెల ఒకటో తేదీ ఇంటి వద్ద కే వాలంటీర్ల ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మన రాష్ట్రంలో కోటి 50 లక్షలు కుటుంబాలు ఉంటే అందులో 60 లక్షల కుటుంబాలకు సుమారు 65 లక్షల పింఛన్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు.వ జిల్లాలోని వృదాప్య, వీవర్స్, వితంతు, అభయహస్తం, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, హిజ్రాలు, మత్స్య కారులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, డిఎంఅండ్‌హెచ్ఓ, సి కె డి యు, కళాకారుల కు, సైనిక వెల్ఫేర్ క్రింద మొత్తం 2,67,796 మందికి రూ.73.04 కోట్లు లబ్ది పొందనున్నా రని తెలిపారు. నియోజకవర్గాల వారీగా చిత్తూరు లోని 28,903 మందికి రూ.7.98కోట్లు, జి డి నెల్లూరు లోని 43,381 మందికి రూ.11.79 కోట్లు, కుప్పం కు చెందిన 36,300 మందికి రూ.10.09 కోట్లు, నగరి లోని 23,279 మందికి రూ.6.34 కోట్లు, పలమనేరు లోని 44,836 మందికి రూ.12.34 కోట్లు, పుంగనూరు లోని 44,181 మందికి రూ.11.98 కోట్లు, పూతలపట్టు కు చెందిన 46,916 మందికి రూ.12.49 కోట్లు లబ్ది పొందనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా అతిథులు చేతుల మీదుగా కొత్త పెన్షన్ల సంబంధించిన మంజూరు పత్రాల ను మరియు పిం ఛన్లు అందజేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:జడ్పీ చైర్మెన్

విశాలాంధ్ర - చిత్తూరు: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు . ఆదివారం చితూర్ అంబేద్కర్ భవన్ లో పెంచిన పెన్షన్లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. వై.యస్.ఆర్ పెన్షన్ కానుక క్రింద పెరిగిన రూ.2,750ల పింఛన్ నేటి నుండి అందించినట్లు చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు . కావున ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే సంక్షేమ ఫలాలు వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటికే అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 60 లక్షల మందికి పెన్షన్ లు అనుతున్నాయని తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా పెన్షన్లు పెంచుతూ అవ్వ తాతలకు ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటినుంచి పెన్షన్లను 2.750 రూపాయలకు పెంచినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విదేశీ వ్యవహారాల సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి, చిత్తూరు నగర మేయర్ అముద,డి ఆర్ ఓ ఎన్. రాజ శేఖర్, డిఆర్డిఏ పిడి తులసి,జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, లబ్ధిదారులు,తదితరులుపాల్గొన్నారు ఈ సందర్భంగా అధికారులు ప్రజా ప్రతినిధులు జిల్లా ప్రజలం దరికీ నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు.

భక్తులకు దర్శన ఏర్పాట్లు చేసిన చైర్మన్, ఈవో

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దర్శనానికి భక్తులు నూతన సంవత్సరం సందర్భంగా అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉచిత దర్శనం, క్యూలైన్లు 100,150లలో బయలుదేరిన భక్తులు, సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, మరియు కార్య నిర్వహణ అధికారి వెంకటేశు దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దేవస్థానం జరుగు నిత్య అన్నదానం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిరంతరాయంగా అన్నదానం ప్యాకెట్లు పంపిణీ చేశారు. దసరాకు వచ్చిన భక్తులకు ఉచిత వాటర్ బాటిళ్లు అందజేశారు. కాణిపాకం హోటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు దాదాపు 2000 మందికి మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమానులు ఎల్వీ నాయుడు, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సన్నిధిలో పముఖులు

విశాలాంధ్ర - ఐరాల : నూతన సంవత్సరం సందర్భంగా స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు, చిత్తూరు ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, చిత్తూరు జడ్పీ చైర్పర్సన్ గోవిందప్ప శ్రీనివాసులు,ఆంధ్రప్రదేశ్ లోకయుక్త జడ్జి జస్టిస్ లక్ష్మణ్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న వరాలే, తెలంగాణ రాష్ట్రం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కార్తీక్ , మాజీ కర్ణాటక ముఖ్యమంత్రి తనయుడు రేవన్న,కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటేశు స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, మండల కన్వీనర్ బుజిరెడ్డి , ఇన్స్పెక్టర్లు రమేష్ , బాబు పాల్గొన్నారు.

మున్సిపల్ ప్రజల సేవకు నేను సిద్ధం : డా.సుధీర్

విశాలాంధ్ర- కుప్పం: నూతన సంవత్సరం పురస్కరించుకుని మొదటి రోజు కుప్పం మున్సిపల్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్, మున్సిపల్ కమిషనర్ రవి రెడ్డి లు కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లను పురపాలక సంఘం కౌన్సిలర్లకు, ఉద్యోగులందరికీ పంచిపెడుతూ కుప్పం పురపాలక సంఘ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ సంవత్సరం సైతం కుప్పం మున్సిపల్ ప్రజానికసేవకు, 365 రోజులు అందుబాటులో ప్రజా సమస్య పరిష్కారానికి సిద్ధంగా ఉంటానని, కుప్పం పురపాలక ప్రజలు అంద రూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రవిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నూతన పెన్షన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దపంజాణి : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన వైయస్సార్ పించన్ కానుక సామాజిక బద్లతా పించన్ల పంపణీ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం గం 2 లకు జరుగునని మండల పరిషత్ అభివృద్ధి అదికారి శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాశన సభ్యులు వెంకట్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన పించన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతా పించన్ సంతృప్తికర స్థాయిలో అర్హతగల లబ్ధిదారులకు నెలకు 2500 రూపాయిలు ఇస్తున్న విషయం తెలిసిందే కాగా ఇప్పుడు పింఛన్ నగదును 2750 రూపాయిలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచి నూతన పెంచన్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలో నూతనంగా మంజూరైన పించన్ లబ్ధిదారులు, సర్పంచులు, యం.పి.టి.సి సభ్యులు, పంచాయతీ కార్యధర్శులు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటరీలు తప్పక హాజరు కావాలని ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు.

పింఛన్ పంపిణీ చేసిన వైస్ చైర్మన్

విశాలాంధ్ర -కుప్పం: పురపాలక సంఘం పరిధి కొత్త పేట సచివాలయం 5 కు సంబదించిన అర్హులకు పెన్షన్లను మున్సిపల్ వైస్ చైర్మన్ మునిస్వామి పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన సంవత్సర శుభ సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ దారులకు రూ.250 పెంచి రూ.2750 , పెన్షన్ లబ్దిదారులకు నూతన వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక పథకం ద్వారా వృద్ధాప్య, వితంతు పెన్షన్, అంగ వైకల్యం పెన్షన్, డయాలసిస్ పెన్షన్ లను అందజేయడం జరిగిందని కొత్తపేట వైకాపా ఇంచార్జ్ , కుప్పం పురపాలక సంఘం మొదటి వైస్ చెర్మెన్ బి. మునస్వామి తెలిపారు. అదేవిధంగా దీర్ఘకాలిక రోగులకు గత ఏడాది నుండి పెన్షన్ కానుక రాలేక ఇబ్బంది పడుతున్నట్టు మున్సిపల్ వైస్ చైర్మన్ మునస్వామి కి తెలియజేయడంతో మళ్లీ వారికి పెన్షన్ వచ్చేలా కృషి చేసినట్లు ఆయన తెలిపారు.

సాయి మాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



విశాలాంధ్ర - కుప్పం:నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కుప్పం సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గుట్టపల్లి రామప్ప సతీమణి కీర్తిశేషులు గుట్టపల్లి కమలమ్మ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు ఆదివారం రామకుప్పం మండలంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాజపేట పంచాయతీలోని యానాది కాలనీలో నిరుపేదలైన 65 కుటుంబాలకు పైగా సుమారు 200 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు జగదీష్ బాబు మాట్లాడుతూ చలికాలంలో గుడిసెలలో నివసిస్తున్న యానాదులు తీవ్రమైన చలికి తట్టుకోలేక బాధపడుతున్న తరుణంలో దుప్పట్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనేటిరాయుని దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర - గంగవరం:నూతన సంవత్సరం సందర్భంగా పలువురు కొనేటిరాయుని ప్రముఖులు దర్శనం చేసుకొన్నారు. టీటీడీ వారి చే కొనేటిరాయుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాతలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అన్నీసౌకర్యాలు కల్పించారు.

ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ ఆయన స్వగ్రామంలో పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీ మిధున్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీ చైర్మన్ శ్రీనివాసులకునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిసిసిబి చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలవ కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, ఎమ్మెల్యే వెంకటే గౌడ కు, ఎంపీ మిధున్ రెడ్డికి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప కు, జడ్పీ చైర్ పర్సన్ వాసు కు, డిసిసిబి చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి లకు పలువురు నాయకులు కార్యకర్తలు వెళ్లి పూల బొకేలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

కిటకిటలాడిన ఆలయాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని ఆలయాల్లో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తులతో కిటకిట లాడారు. ఈ సందర్భంగా కార్వేటినగరం ప్రసిద్ధిచెందిన శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, బాలాజీ నగర్లో వెలసి ఉన్న శ్రీషిరిడీ సాయినాథుని ఆలయం. స్కందపుష్కరణి వద్ద వెలసి ఉన్న శ్రీరాజరాజేశ్వరీదేవి, బంగారమ్మ ఆలయం. సురేంద్రనగరంలోని వరధ వెంకటేశ్వర స్వామి ఆలయాలల్లో భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆదివారం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివారిని ఆలయంలో అర్చకులు వేకువజామున సుప్రభాతం సేవతో మేల్కొలిపి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో పాటు స్వామివారిని పట్టువస్త్ర సుగంధ భరిత ఉప్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

కొత్త సంవత్సరంలో మొక్కలు నాటండి

విశాలాంధ్ర-పలమనేరు :పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర నూతన సంవత్సర ప్రారంభంలో కీలపట్ల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.గ్రామంలో ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరు కనీసం 5 మొక్కలను నాటి పంచాలని కోరారు. మొక్కలు కావల సిన వారికి ఉచితంగా మొక్కలు ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి గ్రామంలో చావిడి వద్ద రావి వేప మొక్కలు నాటి తద్వారా పర్యావరణానికి మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీలపట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్టియు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం మండల విద్యాశాఖ అధికారి ఏం విజయ్ కుమార్ ఎస్టియు మండల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పరిష్కరించడంలో సంఘాల సేవలు మరువలేవని విద్యాశాఖ లో ఏర్పడుతున్న కొత్త సమస్యల పరిష్కారంలో సంఘాలు మరింత కృషి చేయాలని సూచించారు. ఎస్ టి యు ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ శుభం జరగాలని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ఎస్టీ ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేందర్ రాజు ప్రధాన కార్యదర్శిరంజిత్ కుమార్,నాయకులు చంద్ర శేఖర్, బంగారమ్మ, దేవయ్య, న్యామతుల్లా, సుబ్రహ్మణ్యం, కార్తీక్, సర్దార్, అమర్నాథ్, నరేష్, షఫీ, నాగజ్యోతి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

విశాలాంధ్ర- ఎర్ర వారి పాలెం: ఎర్ర వారి పాలెం మండలం చింతగుంట పంచాయతీ చిన్న బైలు వచ్చారు వాండ్ల పల్లి సమీపంలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ కన్నయ్య అక్కడికక్కడే మృతి చెందాడు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిత్తూరులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నగరంలోని అన్ని విధులు వేడుకలతో సందడిగా మారాయి. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని ఆలయాలు ఇతర ప్రార్థన మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధుల కార్యాలయాల్లో సందడి నెలకొంది . నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఒకరినొకరికి శుభాకాంక్షలు తెలుపుకుంటూ నగరవాసులు సంతోషంగా గడిపారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

సూళ్లూరుపేట ఎస్సైని సస్పెండ్ చేయాలి
సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్సై రవిబాబు ను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఆదివారం నేడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల గ్రామం ముస్లిం మైనారిటీ కి చెందిన ఖాషింబీ (22) అనే అమ్మాయి బతుకు తెరువు కోసం సూళ్లూరుపేట ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ పరిశ్రమలో పనిచేస్తున్న క్రమంలో రాజేష్ అనే కుర్రాడు వెంటపడి ప్రేమ పేరుతో మోసం చేశాడని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో కంప్లైంట్ ఇవ్వడానికి వెళ్లిన అమ్మాయిని నానా దుర్భాషలాడి నట్టు సమాచారం సిపిఐ దృష్టికి రావడంతో సిపిఐ బృందం శనివారం పోలీస్ స్టేషన్ కెళ్లగా ఎస్సై వ్యవహార శైలి మాట తీరు అప్రజాస్వామికంగాను , అసభ్యకరంగాను ఉండిందని ఇలాంటి ఎస్సై ల వల్ల పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా ఉంటుందని అన్నారు. ప్రేమించి మోసం చేసిన రాజేష్ ను పెళ్లి చేయించమని అడగగా ఆ అమ్మాయిని దబాయిస్తూ 10 లక్షల తీసిస్తాను తీసుకోండి అని బేరాలు కుదురుచడానికి ఎస్సై చేస్తున్న పద్ధతి సరైంది కాదన్నారు. ప్రేమించి కడుపు చేసిన అమ్మాయిని వదిలేసి మరో అమ్మాయితో పెళ్ళికి సిద్ధపడ్డ రాజేష్ కు ఎస్సై రవిబాబు మద్దతు ఇవ్వడం వెనుక ఉన్న రహస్యం సంబంధిత పై అధికారులు అర్ధం చేసుకోవాలని కోరారు. స్టేషన్కు వెళ్లిన సిపిఐ నాయకత్వంపై మీరెవరు మా పోలీస్ స్టేషన్ కి రావడానికి ఈ స్టేషన్ నాది నా ఇష్టం వచ్చినట్టు ఉంటాను అడగడానికి మీరెవరు ముందు బయట పొండి అని ఇష్టం వచ్చిన రీతిలో నాయకుల్ని దబాయించడం అంటే సూళ్లూరుపేట గ్రామీణ ప్రాంత పేదల పరిస్థితి ఇంకా ఏ మేరకు ఉంటుందో దీన్ని బట్టి అర్థమైంది అని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి , జిల్లా కార్యవర్గ సభ్యులు అందరి సెల్ ఫోన్లను లాక్కోమని మహిళా కానిస్టేబుల్ కు హుకుం జారీ చేయడం ఎస్సై గారి దగ్గర ఉన్న సెల్ ఫోన్ నుండి నాయకులందరినీ ఫోటోలు తీసి భయభ్రాంతులకు గురి చేయడం చూస్తుంటే పోలీస్ స్టేషన్ రవి బాబు గుత్త సొత్తు అనుకుంటున్నాడని విమర్శించారు. ఇలాంటి పొగరుబోతు ఎస్సై రవిబాబును సస్పెండ్ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

పెంచిన పించన్లను లబ్ధి దారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -యర్రవారిపాళ్యం: ఫించన్లు క్రమంగా రూ. 3వేలుకు పెంచుకుంటూ పోతామని పాద యాత్రలో జగనన్న ఇచ్చిన హామీ మేరకు దశల వారీగా పించన్లను పెంచుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా రూ.2750లు పించన్లు ఇచ్చే గొప్ప మనస్సు కలిగిన సీఎం జగనన్న మాత్రమే అన్నారు. ఎర్రావారిపాళెం మండలం నెరబైలు, చిన్న గొట్టిగల్లు మండలం భాకరాపేట గ్రామ సచివాలయాల పరిధిలో పింఛను దారులకు పెరిగిన మొత్తంతో కలపి రూ.2750లు పంపిణీ చేశారు. అనంతరం పెరిగిన పింఛన్ తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చెవిరెడ్డిలను ఆశీర్వదిస్తూ తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. పెరిగిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంకు వస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డిపై పూల వర్షం కురిపిస్తూ సాదర స్వాగతం పలికారు.

పేదల సేవే మా పరమార్ధం

విశాలాంధ్ర- తొట్టంబేడు: పేదల సేవే తమ పరమార్థమని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ వెలంపాటి కోటేశ్వరబాబు, ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి చెప్పారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం తొట్టంబేడు మండలం పిల్లమేడు, మామిడిగుంట గిరిజనకాలనీల్లో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు, పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు, కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వినియోగదారుల హక్కులను కాపాడటానికి పని చేస్తోందన్నారు. వినియోగదారులకు ఎవరైనా అన్యాయం చేస్తే తమ కమిషన్ కు తెలియచేయాలని వారు కోరారు. తాము ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. తాము వినియోగదారుల హక్కుల కోసమే కాకుండా ఈ కమిషన్ ద్వారా పేదలకు సేవ చేయాలని కూడా నిర్ణయించుకున్నట్లు వారు చెప్పారు. పేదలకు సేవ చేయడానికి ఇదో మంచి వేదిక అని వారు అభిప్రాయపడ్డారు. పేదలకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్దలు చెప్పారని... అందుకే తాము పేదలకు సేవ చేస్తున్నట్లు వారు చెప్పారు. పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉందన్నారు. పేదలకు మరిన్ని సేవలు అందించి అందరికీ ఆదర్శంగా ఉండాలన్నదే తమ అభిమతం అన్నారు. అనంతరం ఎన్ సీ ఆర్ సీ పై పిల్లమేడు, మామిడిగుంట గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురవయ్య, భాస్కర్, ధనుంజయ్, మహేష్ నాయుడు, సురేష్, బాబు, మణికంత, రామయ్య, శ్రీను, కాటయ్య, రాఘవయ్య, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన ఏడాది వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులకు వారి అభిమానులు దుశ్శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రముఖుల ఇళ్లలో వారి అభిమానుల సందడి నెలకొంది. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు, దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి కోలా ఆనంద్, కాంగ్రెస్ నేత డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు, ఆప్కో మాజీ డైరెక్టరు, స్కిమ్స్ విద్యా సంస్థల అధినేత మిద్దెల హరి, జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటాతో పాటు పలువురు ప్రముఖులకు వారి అభిమానులు శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులకు కూడా పలువురు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో రద్దీ నెలకొంది. ఉదయం నుంచి రాత్రి ఆలయం మూసే వరకు రద్దీ కొనసాగింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. ఇక నూతన ఏడాది వేడుకల సందర్భంగా శ్రీకాళహస్తిలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథం, 1వ పట్టణ సీఐ అంజూయాదవ్, 2వ పట్టణ సీఐ బాస్కరనాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద శ్రీకాళహస్తిలో నూతన ఏడాది వేడుకలు ప్రశాంతంగా జరిగాయి.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నాయకులు

విశాలాంధ్ర - ఏర్పేడు: మండలం రాజుల పాల్యం పంచాయతీ అముడూరు మరియు పల్లం పంచాయతీ నందు పెద్ద ఎత్తున ఇంటింటికి వెళ్లి ఈ యొక్క వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తు చేస్తూ ఇంటింటికి వెళ్లి నిత్యవసరం పెరుగుదల నిరుద్యోగ సమస్య ఇసుక మాఫియా కరెంటు చార్జీల పెరుగుదల వృద్దులు వితంతువులు వికలాంగుల పెన్షన్లు తీసివేయడంపై తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ ఆ ఫార్మేట్లో నింపుతూ అదే విధంగా 9261292612 మిస్సుడు కాల్ ఇప్పిస్తూ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఏ విధంగా గ్రామంలో రోడ్ల దుస్థితిని పరిశీలించడం అయినది అముదూరు పోవు రోడ్డు ధ్వంసం అయినదాన్ని పరిశీలించడం అయినది పల్లం పేటలో పలువురు చిరు వ్యాపారస్తుల్ని కలిసి వారి సమస్యల్ని తెలుసుకోవడం జరిగింది వారికి సబ్సిడీ రుణాలను ఇవ్వలేదని వారు తెలపడమైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి యూనిట్ ఇంచార్జ్ చంద్రశేఖర్ జిల్లా రైతు మాజీ ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు రాఘవేంద్రరావు జగదీష్ నాయుడు మాజీ సర్పంచ్ గుర్రపునాయుడు పార్లమెంటు బిసి ఉపాధ్యక్షులు రాచేటి సుబ్రహ్మణ్యం నియోజకవర్గ మహిళా ప్రెసిడెంట్ కృష్ణవేణి పార్లమెంట్ ఎస్సీ అధికార ప్రతినిధి రమణయ్య పార్టీ నాయకులు మునయ్య తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుదాం : కలెక్టర్
జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

విశాలాంధ్ర - తిరుపతి : 2023 నూతన సంవత్సరంలో నూతన జిల్లా తిరుపతిని మరింత అభివృద్ధి పథంలో నడపడానికి అధికారులు అంతా కలిసి సమిష్టి కృషితో పనిచేద్దామని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జెసి డీకే బాలాజీ, డిఆర్ఓ శ్రీనివాస రావు, ఆర్డీవో లు కనక నరసారెడ్డి, రామారావు, జిల్లా అధికారులు కలెక్టర్ వారిచే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచిస్తూ తిరుపతి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు, ఆక్వారంగ అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయని యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా అధికారులందరూ సమిష్టి కృషితో నూతన సంవత్సరంలో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుండేలా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు అంకిత భావంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పీడీ జ్యోతి తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైయస్సార్ పెన్షన్ కానుక రూ.2500 నుండి రూ.2750 రూపాయలకు పెంచిన మరియు పెన్షన్ వారోత్సవాల గోడపత్రిక ను విడుదల చేశారు.జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ , జెసిల పిలుపుమేరకు బోకే లకు బదులుగా పెద్ద ఎత్తున నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిల్ లతో జిల్లా కలెక్టర్ , జెసి వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఒకరికొకరు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం ఇద్దరు కలసి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారిని, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి వారిని క్యాంపు కార్యాలయాలలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పేటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
చెంగాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవయ్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో నూతన సంవత్సర సంబరాలు అంగరంగ వైభవముగా ప్రారంభించారు.ఆలయమంతా రంగు రంగుల పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించి ఆలయమంతా రంగవల్లులతో నింపి, విద్యుత్ వెలుగుల మధ్య ఆలయాన్ని దేదీప్యమానంగా నిలిపారు,తెల్లవారు జామున అమ్మణ్ణికి ప్రత్యేక అభిషేకాలు చేశారు, అనంతరం ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి , ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి అమ్మణ్ణిని దర్శించుకొని పూజలు చేశారు ఈ సందర్భముగా ఆలయం లో ఏర్పాటు చేసిన జ్యోతిని వెలిగించారు,ఈ సందర్భముగా ఆలయ చైర్మన్ తో పాటు మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి దంపతులకు ,కళత్తూరు రామ్మోహన్ రెడ్డి కి చేతులు మీదుగా ఆలయ గౌరవాన్ని అందజేశారు,ఆలయం లో ఏర్పాటు చేసిన కోలాట భజనలు అందరి దృష్టిని ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో ఆలయ ట్రస్ట్ సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్ రెడ్డి,వంకా దినేష్ ,మన్నెముద్దు పద్మజ,బండి సునీత, నాగమణి,కర్లపూడి సురేష్, ఓలేటి బాల సత్యనారాయణ ,పెనుబేటీ మారేమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ కొండచుట్టు ఉత్సవాల
పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి కొండ చుట్టు ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం తుమ్మలగుంటలోని ఆయన ఇంటి వద్ద ఆవిష్కరించారు. ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించే అమ్మవారి కొండ చుట్టు ఉత్సవాలకు భక్తులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో రామకృష్ణారెడ్డి పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

రామ్ కుమార్ రెడ్డిని కలిసిన సురేంద్ర

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి వైసీపీ సీనియర్ నాయకులు మేరువా సురేంద్ర ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా జిల్లాలోని సీనియర్ నాయకులను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు వాకాడలోని మేదరమల్లి నివాసంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు రామ్ కుమార్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు గూడూరు లోని మెరుగు మురళిని కలిసి, నెల్లూరు లో మాజీ జల వనరుల శాఖ మంత్రి పేరు పోయినా అనిల్ కుమార్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పోతుగుంట విజయబాబు సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతాల్లో నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, విజయాలతో పాటు సుఖ సంతోషాలు కలగాలని టీడీపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి పోతుగుంట విజయబాబు ఆకాంక్షించారు. ఆదివారం నూతన సంవత్సరం తొలిరోజు పురస్కరించుకుని పట్టణంలోని టీబీ రోడ్డులో ఉన్న ఆయన కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధి పట్ల దృష్టి సారించాలని సూచించారు. సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు అనంతరం విజయబాబుని దుస్సాలువ, పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రవి నాయుడు, మాజీ ఎంపిటీసి జి.దనపాల్,కె వి ఎస్ కె స్టేట్ డైరెక్టర్ సుమన్ నాయుడు,టీ ఎన్ టీ యూ సి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆరవ ప్రకాష్ చంద్రాయాదవ్, జె కె మేఘనాథ్ జలకం నవీన్, వంశీ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చిదా పయనిర్ మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

మిద్దెల హరి యువసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా వైసీపీ బీసీ విభాగ అధ్యక్షులు, మాజీ ఆప్కో డైరెక్టర్ మిద్దెల హరి అభిమానులు మిద్దెల హరి యువసేన కార్యాలయం వద్ద ఆదివారం నూతన ఏడాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మిద్దెల హరిని యువ సేన కార్యకర్తలు గజమాల, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిద్దెల హరి తమ అభిమానులు మధ్య కేక్ ను కట్ చేశారు. పట్టణ ప్రముఖులు సిద్దులుగారి జయబాబు , కొట్టెడి మధుశేఖర్, అంజూరు శ్రీకుమార్, అడపాల ప్రసాద్ తదితరులు మిద్దెల హరిని దుశ్శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు, ఆర్టీసీ యూనియన్, , బీసీ సంఘాలు, చేనేత కార్మిక యూనియన్, ముస్లిం మైనార్టీ నాయకులు, స్కిమ్స్ కళాశాల అధ్యాపకులు, మీడియా ప్రతినిధులు, వార్డు ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిద్దెల హరి మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.

సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర- చంద్రగిరి: వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం రూ 2000 నుండి రూ. 2250 పెంచి మళ్ళీ రూ 250 పెంచి రూ.2500 ఉన్న పెన్షన్ రూ.250 పెంచి నేటి నుంచి పెన్షన్ రూ.2750 ఇవ్వనున్నారు. పెన్షన్ పెంచిన సందర్భంగా సీఎం వై యస్ జగన్ మోహన్ రెడ్డి , శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పింఛనుదారులు కేక్ కటింగ్ జరపడం జరిగింది. కార్యక్రమానికి అవ్వ తాతలకు రూ.2750 పెన్షన్ కానుక అగరాల సర్పంచ్ భాస్కర్ రెడ్డి చంద్రగిరి దక్షిణ మండల అధ్యక్షులు దేవా రెడ్డి , గ్రామ వాలంటీర్స్ మునిరాజారెడ్డి, షరీఫ్,ఆశిక్, సోమశేఖర్, వాసంతి,మునిదీపిక,నీరజ, పెన్షన్ డబ్బులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హాజరైన ఉప సర్పంచ్ సుశీలమ్మ సచివాలయం కన్వీనర్స్ బాలకృష్ణ ,గృహ సారథులు రహీమ్, పూరషోత్తం, చిరంజీవి,పార్టీ నాయకులుమరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - వెంకటగిరి : భారత దేశంలోనే న్యాచురోపతి వైద్యంలో ఎంతో పేరుగాంచిన డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్ ఆధ్వర్యంలో పాల కేంద్రం దగ్గరలో ఉన్న ట్రస్ట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మస్తాన్ యాదవ్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు, అలాగే అభిమానుల మధ్యనే భారీ కేకులు కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడకుండా2023 ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని ,ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వెంకటగిరి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని ప్రజలకు అన్ని మౌలిక వసతులు ప్రభుత్వాలు కల్పించాలని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం చేయాలని నాయకులు కృషి చేయాలని, వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు ఆర్డీవో ప్రత్యేక అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ చిల్లకూరు తాహాశీల్దారు కార్యాలయంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి మండల పరిధిలోని అన్నీ గ్రామాల ప్రజల నుండి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అర్జీల స్వీకరణ కోసం అందుబాటులో ఉంటారు. డివిజనల్ అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరు కానున్నారు. మండల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని తాహాశీల్దారు సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వెంకటగిరి: హిదాయితిల్ ఇస్లాం జామియా మసీద్ వెంకటగిరి తిరుపతి జిల్లా కమిటీ వారు వెంకటగిరి శాసనసభ్యులు మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి కమిటీ ప్రెసిడెంట్ గౌస్ బాషా, సెక్రెటరీ సయ్యద్ అబూబకర్, కమిటీ మెంబర్లు సయ్యద్ చాన్ భాష షఫీ, మిగిలిన సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు నెల్లూరులోని ఆయన నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిపి తెలియజేశారు.

ఎస్టీ కాలనీలో కొబ్బరి మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర -యర్రవారిపాళ్యం: ఎర్రావారిపాళెం మండలం నెరబైలు ఎస్టీ కాలనీలో ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి మహిళలకు కొబ్బరి చెట్లు అందించారు. పచ్చని చెట్లు పెంచటం వల్ల అనేక లాభాలు కలుగుతాయని కొబ్బరి చెట్లు వంటి వాటిని నివాస గృహాలకు కాస్త దూరంగా గ్రామంలో అంతర్గత రోడ్లుకు ఇరువైపులా నాటాలని సూచించారు. నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా మొక్కలు పంపిణీ చేయడం పట్ల స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

భారతీయ సంప్రదాయంలో గోమాతకు విశిష్టమైన స్థానం
- బీజేపీ నేత డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి రూరల్: భారతీయ సంప్రదాయంలో గోమాతకు విశిష్టమైన స్థానం ఉందని బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప చెప్పారు. శ్రీకాళహస్తి మండలం అక్కుర్తిలో నూతన ఏడాదిని పురస్కరించుకుని అభయాంజనేయ స్వామివారి ఆలయంలో ఆలయ నిర్మాణదారులు, ధర్మకర్తలైన జూలుగంటి సత్యనారాయణ శెట్టి, వారి కుమారుల ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకల్లో చంద్రప్ప పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయంలోనే టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు పోతుల రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగిన గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ... గోమాతను ప్రతి ఒక్కరూ పూజించాలని కోరారు. ఇక ఆలయ నిర్మాణదారులైన జూలుగంటి సత్యనారాయణ, వారి కుమారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరింత మందికి సహాయం చేసే శక్తిని వారికి ప్రసాదించాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు గరికపాటి రమేష్, పుణ్యం ఢిల్లీ కుమార్ , విద్యా జ్యోతి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి దంపతులు, స్థానికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి నంద దంపతుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి నూతన ఏడాది పర్వదినం పురస్కరించుకుని నంద మెడికల్స్ అధినేత నంద (నరసింహులు), ఆయన సతీమణి, ధర్మకర్తల మండలి సభ్యురాలు సునీత పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఏడాదిలో బియ్యపు మధు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు కోరుకున్నారు. బియ్యపు మధుకు శ్రీకాహస్తీశ్వరస్వామి ఆశీస్సులు అన్ని వేళలా ఉండాలని దేవుని ప్రార్థించారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యులు కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

టాస్క్ ఫోర్సులో నూతన సంవత్సరం వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సులో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. టాస్క్ ఫోర్సు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, పోలీసు స్టేషన్ సీఐ చంద్రశేఖర్ ల అధ్వర్యంలో ఎస్పీ కే.చక్రవర్తి కేక్ కట్ చేశారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ గత 2022కన్నా ఎక్కువ శ్రమించి, ఎర్రచందనం కాపాడాలని అన్నారు. శేషాచలం అడవుల్లోని అరుదైన ఎర్రచందనం విదేశాలకు తరలిపోతున్నాయని గుర్తు చేశారు. దీనిపై అందరూ కలసి పని చేసి, స్మగ్లింగ్ ను నిరోధించాలని తెలిపారు. దుంగలను పట్టుకోవడం కన్నా, చెట్లను నరకకుండా ఉండేలా శ్రమిద్దామని పిలుపునిచ్చారు.

అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామంలో వెలసివున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారక్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు దేవస్థానం ధర్మకర్తల మండలి జూలుగంటి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని, స్వామి వారిని దర్శంచుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, 11 గోవులకు గోపూజ కార్యక్రమాన్ని కూడా జరిపించారు. ఈ సందర్భంగా తిరుచానూరు పద్మావతి అమ్మవారి లక్ష బిల్వార్చన కుంకుమ, తిరుమల కంకణములు, హరిద్వార్ నుంచి తెప్పించిన రుద్రాక్ష కాయలను భక్తులకు అందజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కురుగొండ్ల రామకృష్ణ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు, అలాగే అభిమానుల మధ్యనే భారీ కేకులు కట్ చేశారు.కురుగొండ్ల రామకృష్ణ గారు మాట్లాడుతూ.2022లో దాదాపు అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మూడేళ్లుగా కరోనా వైరస్ ప్రభావంతో ఎంతోమంది జీవనోపాధి కోల్పోయారు. 2023 ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని ,ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.